RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 294 | ఆదివారం, ఏప్రిల్ 05 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram, Guntur, Nellor, Ongole, kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**

**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**

**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**● సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు ● కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయిoచిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



# గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,ఏప్రిల్ 04 :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, మిగతా2లో...

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**● పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై,ఏప్రిల్ 04 :**మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన మిగతా2లో...

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**



2లో

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**

**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తు న్నారని సీపీ తెలిపారు. మిగతా2లో...

ఆదివారం, ఏప్రిల్ 05, 2026

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

## - ఫీజుల నియంత్రణ బిల్లుపై..

## ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,ఏప్రిల్ 04 ఆ:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేం దుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ పై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.




**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియమాకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపౌ ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**వరంగల్,ఏప్రిల్ 04 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు-66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ్÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జోరు

**– చైర్మన్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్యామల బాధ్యతల స్వీకరణ**

**– ప్రజా అభివృద్ధే లక్ష్యం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి కొత్త నాయకత్వం బాధ్యతలు చేపట్టింది**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా, ముత్యాల శ్యామల వైస్ చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితర ప్రముఖులు హాజరై నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకంగా పాలన సాగించాలని సూచించారు. మౌలిక వసతులు, శుద్ధి నీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తానని చెప్పారు. వైస్ చైర్మన్ శ్యామల కూడా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి దిశగా ఈ కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా ాూజలు పంపిణీ

**– వైద్య చికిత్సకు ప్రభుత్వ సహాయం లబ్ధిదారులకు రూ.8.5 లక్షల ఆర్థిక మద్దతు**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేదల వైద్య అవసరాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చికిత్స ఖర్చులను భరించే విధంగా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. శనివారం పికెట్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మొత్తం రూ.8 లక్షల 50 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ాూజ) పత్రాలను అందజేశారు. బాలంరాయి అన్నానగర్‌కు చెందిన వరడోలు యాదగిరికి రూ.4 లక్షలు, రసూల్‌పుర గన్‌బజార్‌కు చెందిన శివం భరత్‌కు రూ.2 లక్షలు, ఓల్డ్ బోయిన్‌పల్లి సమతానగర్‌కు చెందిన మొహమ్మద్ సలీంకు రూ.2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కార్పొరేట్ స్థాయి చికిత్స కూడా ఇక్కడే పొందవచ్చని చెప్పారు. అవసరమైన వారు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అంతేకాక, సహాయం అందుకున్న వారు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# ఇబ్రహీంపట్నంలో ప్రైవేటు స్కూల్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**– ఏఐ యుగానికి తగిన విద్యా మార్పులు, రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శ్రీకారం**







(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–ఇబ్రహీంపట్నం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆధునిక విద్యా విధానాలకు అనుగుణంగా రూపొందించిన ఏవిఎన్ లేక్‌ఫీల్డ్ గ్లోబల్ స్కూల్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థను తన ఆలోచనల ప్రతిబింబంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి దశలో ప్రారంభమైన ఈ ప్రణాళికను రెండో దశలో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాల దృష్ట్యా, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విద్యా వ్యవస్థలో మార్పులు తప్పనిసరి అవుతున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా నైపుణ్యాలను సంపాదించాల్సిన అవసరం ఉందని, అందుకు తగిన విధంగా విద్యా ప్రమాణాలను మార్చాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలను అభినందించారు.

# దలైలామాను కలిసిన బీసీ నేత డాక్టర్ అరుణ కుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 04: హిమాచల్ ప్రదేశ్ లోని టెన్జిన్ గ్యాట్సో (14వ దలైలామా)ను రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తనయుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్. అరుణ్ కుమార్ కలిసి టిబెట్ ప్రజల స్వేచ్ఛ కోసం జరుగుతున్న పోరాటానికి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా అహింసా మార్గంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన దలైలామా అరుణ్ కుమార్ ను ప్రోత్సహిస్తూ ఆశీస్సులు అందజేశారు. శాంతి, కరుణ, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన దలైలామా మార్గదర్శనం యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ బేటి సామాజిక న్యాయం, మానవ హక్కులు, శాంతి కోసం కృషి చేసే నాయకుల మధ్య స్ఫూర్తిదాయకమైన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప



టేక్మాల్ ఏప్రిల్04(హైద్రాబాద్ ఎస్టేట్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సీఐడీ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు చేపట్టారు. ఈ క్రమంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో పోలీసులు ముందస్తు అప్రమత్తమై బీఆర్ఎస్ నాయకులను శనివారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని సీఐడీ ఆఫీసు ముట్టడికి వెళ్లకుండా, అలాగే మండల కేంద్రంలో ధర్నాలు నిర్వహించకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. టేక్మాల్ పోలీసులు తెల్లవారుజామునే రంగంలోకి దిగి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ లను అదుపులోకి తీసుకున్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల భారం... ప్రభుత్వ నిర్లక్ష్యం పై కవిత గళం

**– ఫీజుల దోపిడీపై చర్యలు ఎక్కడ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు కోరిన కవిత**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–హైదరాబాద్ :ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కల్వకుంట్ల కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పేద మరియు మధ్య తరగతి కుటుం బాలు ఫీజుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ఆమె పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించిన సందర్భంలో, లక్షలాది కుటుంబాలపై ప్రభావం చూపుతున్న విద్యా ఫీజుల నియంత్రణ అంశంపై ఎందుకు అదే విధంగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంలేదని ప్రశ్నించారు. విద్యా కమిషన్ సిద్ధం చేసిన ముసాయిదా బిల్లు నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. బిల్లు సిద్ధంగా ఉన్నప్పటికీ అమలు చేయడంలో ఆలస్యం ఎందుకని ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా, కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్బంధం లేకుండా ఫీజులను పెంచుతూ ప్రజలపై మరింత భారం మోపుతున్నాయని ఆమె ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలతో ప్రభుత్వ అనుబంధం ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా ఫీజుల పెంపు కొనసాగుతుండటాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వానికి కార్పొరేట్ విద్యాసంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయో వెల్లడించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజల కష్టార్జిత సంపాదన మొత్తం విద్యా ఖర్చులకే వెళ్తోందని, ఇది సామాన్య ప్రజల భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి నిజమైన సంకల్పం ఉంటే వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, లేకపోతే ప్రజల నమ్మకాన్ని కోల్పోతుందని హెచ్చరించారు. సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం రేపు ఇక సింగరేణి సంస్థ పరిరక్షణపై చర్చించేందుకు ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి మరియు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో కార్మిక సమస్యలు, మెడికల్ బోర్డు వ్యవహారం, బకాయిలు, నియామకాల అంశాలు తదితర విషయాలు చర్చకు రానున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు పాల్గొననున్నారు.

# బాసర సరస్వతి ఆలయానికి రూ.225 కోట్ల అభివృద్ధి



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–నిర్మల్ జిల్లా బాసరలో గోదావరి నది ఒడ్డున వెలసిన పవిత్ర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్రంగా పరిశీలించారు. భక్తుల విశ్వాసాలను కాపాడుతూ, ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం రూ.225 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రముఖ దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, సంబంధిత అధికారులు మాస్టర్ ప్లాన్ వివరాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ ప్రాజెక్ట్ ముఖ్యాంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక సూచనలు చేస్తూ, అభివృద్ధి పనులు శాస్త్రీయంగా, భక్తి పరిరక్షణతో కొనసాగాలని ఆదేశించారు. ఈ నెల 6వ తేదీన ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో భక్తుల రద్దీ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, విశాలమైన రహదారులు, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, భక్తుల ఆధ్యాత్మిక అనుభవం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే విధంగా, తిరుమల తిరుపతి తరహాలో ఆలయ పరిసరాల్లో రాజకీయ కార్యకలాపాలకు పూర్తిగా నిషేధం విధించాలని ఆదేశించారు. ఆలయ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కేవలం ఈవీ వాహనాలనే అనుమతించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ ద్వారా బాసర సరస్వతి దేవస్థానం దేశవ్యాప్తంగా మరింత విశిష్టతను సంతరించుకుని, భక్తులకు ఆధ్యాత్మికంగా మరింత అనుభూతిని అందించనుంది.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి, రాష్ట్రంలో శాంతిభద్రతలపై ప్రశ్నలు

**– గూండాల రాజ్యం"గా తెలంగాణ మారిందా ప్రతిపక్షంపై దాడులతో రాజకీయ వేడి**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 4:–హైదరాబాద్: ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించింది. ఈ ఘటనను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం" పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం రాష్ట్రాన్ని "గూండాల రాజ్యం"గా మార్చేసిందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష నేతకు చెందిన కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అనే సందేహం ప్రజల్లో నెలకొంటోందని వారు పేర్కొన్నారు.

పోలీసుల వ్యవహారశైలిపై కూడా వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న పోలీసులు, దాడులకు పాల్పడుతున్న వారిని అడ్డుకోవడంలో విఫలమవుతున్నారని, కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలు చేశారు.

ఇక బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఈ తరహా దాడులకు భయపడబోమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ప్రజల నుంచి కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరుగుతోందని, భవిష్యత్తులో ప్రజలే తగిన సమాధానం ఇస్తారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ పోరాటం కొనసాగిస్తామని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని బీఆర్ఎస్ నాయకత్వం వెల్లడించింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## తంపులూరు పంచాయతీ నిధుల దుర్వినియోగం మెదక్ జిల్లా డిపిఓకు గ్రామస్తుల ఫిర్యాదు



**టేక్మాల్ ఏప్రిల్ 04(హైద్రాబాద్ ఎస్టేట్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని తంపులూర్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు భారీగా దుర్వినియోగమయ్యాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈమేరకు పంచాయతీ కార్యదర్శి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మెదక్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి రాతపూర్వక ఫిర్యాదును గ్రామస్తులు అందజేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ. 9,25,000/- తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేలు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.నిధుల ఖర్చుపై గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, ఆయన పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. నిధులు ఎక్కడ ఖర్చు చేశారు? ఏ పనులకు వినియోగించారు? అనే విషయాలపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన అధికారులపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వ్యాపార సముదాయ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం




**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ :** మహేశ్వరం ప్రతినిధి దూసకంటి ప్రభాకర్ : మహేశ్వరం మండల్ కేంద్రంలోని గడికోటలో మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యాపార సముదాయ సంఘాల భవిష్యత్తు కార్యాచరణసభ్యత్వ నమోదు రుసుము 1100 రూపాయలు. ప్రతి నెల అనుబంధ సంఘముల సమావేశాలు రెండు నెలలకు ఒకసారి నాలుగో శనివారం రోజున మహేశ్వరం వ్యాపార సముదాల సంఘం సర్వసభ్య సమావేశంనూతన దుకాణములు ఏర్పాటు
అనుబంధ సంఘాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ. పై విషయాలపై సంఘములో చర్చించి తీర్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం, ఉపాధ్యక్షులు మొలగాని మహేష్, జేల్లెల శివకుమార్, కోశాధికారి గాజుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి షేక్ హాజీ బాబా, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య, ఫుట్వేర్ యూనియన్ అధ్యక్షులు దానప్ప గారి నరసింహ,బైక్ మెకానిక్ అండ్ ఆటోమొబైల్స్ యూనియన్ అధ్యక్షులు మంకాల రామచంద్రయ్య, బ్యాంగిల్ స్టోర్ అండ్ లేడీస్ కార్నర్ యూనియన్ అధ్యక్షులు గాజుల నాగరాజు, ఫుడ్ యూనియన్ అధ్యక్షులు షేక్ అలీ, మటన్ అండ్ చికెన్ యూనియన్ అధ్యక్షులు టి0గిరికారి రవి, టైర్ పంచర్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు గాండ్ల శేఖర్, స్టీల్ ప్లాస్టిక్ అండ్ స్టేషనరీ యూనియన్ అధ్యక్షులు దుమ్మే తిరుమలేష్, వివిధ సంఘాల సభ్యులు చెప్పి శెట్టి సేవాక్, చెప్పి చెట్టి శ్రీశైలం, మొహమ్మద్ ఖదీర్, సయ్యద్ హాఫీజ్ బీన్ ఇబ్రహీం, గోవర్ధన్ చారి, కౌకుంట్ల శ్రీనివాస్, వెల్డింగ్ కృష్ణ,ఆనంద్ ప్రభాకర్, భీమనపల్లి రాజేష్, సయ్యద్ నుస్రత్ అలీ,ఏర్పుల నరేష్, దానప్ప గారి ప్రవీణ్, బొమ్మనమైన శ్రీకాంత్, బంగారుగళ్ల అరుణ్,సునీల్ మార్వాడి, రఘురాం మార్వాడి, షేక్ సయీద్, అనిల్ మార్వాడి. తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి నిరుపేద కుటుంబం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలి : సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, మహేశ్వరం ప్రతినిధి దూసకంటి ప్రభాకర్ :** మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో ఇందిరమ్మ పెండింగ్ ఇండ్లను మండల్ హౌసింగ్ ఏఈ విలేజ్ కార్యదర్శి తో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ,రవి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లబ్ధిదారులు తొందరగా ఇండ్లు పూర్తి చేసుకొని బిల్లు తీసుకోవాలని చెప్పారు, ఈ విషయంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్ పెండింగ్ లో ఉన్న బిల్లు తొందరగా శాంక్షన్ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు, ఈ విషయంలో ఆయనతో ప్రత్యేకంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లను కట్టి ఇచ్చే విధంగా ఇండ్లను పరిశీలించడం జరిగింది, విలేజ్ సెక్రెటరీ శ్రీనివాస్, లబ్ధిదారులు ఆశ పల్లి ప్రదీప్, పెంజల్ శంకరమ్మ, కొండని సత్తయ్య, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బక్కని రవి మాదిగ, బక్కని అశోక్, కొండని రవి, కొండని చందు తదితరులు పాల్గొన్నారు

## రోజూ గాఢంగా నిద్ర పోతున్నారా, లేదా.. అలా చేయకపోతే ఇబ్బందులు తప్పవు..



లోతైన నిద్ర (డీప్ స్లీప్) రావడంలో ఇబ్బంది పడుతున్నట్లయితే, దాని వెనుక శారీరక ఆరోగ్య పరిస్థితి కారణంగా ఉండవచ్చని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రచురితమైన నిద్రపై పరిశోధన ప్రకారం శారీరక ఆరోగ్యం, నిద్ర మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. దేశంలో చాలా మంది ఇప్పటికే తమ జీవనశైలివల్ల సరిపడా నిద్ర పొందడంలో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా శారీరక చురుకుదనం లోపం నిద్ర లోతు, నిద్ర చక్రం, తదుపరి రోజు మానసిక స్థితిపై ప్రభావం చూపుతోంది. వయస్సును బట్టి అవసరమైన నిద్ర గంటలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. డిజిటల్ పరికరాలపై అధికంగా ఆధారపడటం, కాలుష్యం పెరగడం, వాతావరణ ఉష్ణోగ్రతలు అధికమవడం, పోషకాహారం లోపం వంటి అంశాలు కలిసి నిద్ర సమస్యలను మరింత పెంచుతున్నాయి. దీంతో లోతైన నిద్ర లేకపోవడం వల్ల మానసిక విశ్రాంతి సరిగా లేకపోవడం,

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష

**- పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు**
**- టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**





**ఖమ్మం, ఏప్రిల్ 04:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అర్హులైనజర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్,ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు జిల్లా టిబిజేఏ అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యదర్శి కాసోజుశ్రీధర్, టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్,కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్,కార్యదర్శి కప్పల మధు,ఖమ్మం ప్రెస్ క్లబ్అధ్యక్షుడు ఆన్తోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, కార్యదర్శి చెరుకుమల్లి సతీష్, జిల్లా ఈసీ మెంబర్స్ కుంభం రవికుమార్, నాగేశ్వ రరావు, నాగకృష్ణ, మామిడాల వీరబాబు, మహమ్మద్ షకిల్ పాషా, లింగాల రామ్మూర్తి, ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామ కృష్ణ బాబు, కల్లేపల్లి లింగయ్య, స్వాతి, శివ, జగదీష్,గౌరవ ప్రధాన సలహాదారుడు జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మంజిల్లా నూతన అధ్యక్షుడుగా నానబాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి గా ఆర్వపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్ ల తో పాటు పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరిగింది. సమావేశంలో
పాల్గొన్న సభ్యులంతా కమిటీని
ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఏప్రిల్ 25తో తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశ

**- కవిత నాయకత్వంలో నూతన పార్టీ ఆరంభానికి సన్నాహాలు జోరు**
**- సామాజిక సమానత్వం లక్ష్యంగా కొత్త రాజకీయ శక్తి అవతరణ**
**- మేడ్చల్ సభతో కవిత నాయకత్వానికి భారీ బలం**



**(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) ఏప్రిల్ 4:-**శంకర్‌పల్లి, తెలంగాణ రాజకీయాల్లో మార్పు దిశగా మరో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఈనెల 25న ప్రకటించనున్న నూతన రాజకీయ పార్టీ ఏర్పాట్లకు సంబంధించి శంకర్‌పల్లి మండల కేంద్రంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కె. శివశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.
తెలంగాణ ఆత్మగౌరవం -- పార్టీ ప్రధాన దిశ
సమావేశం అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, సబ్బండ వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూల సూత్రాలపై ఈ కొత్త పార్టీ ఏర్పడుతోందని వివరించారు. తెలంగాణ గుర్తింపును కాపాడుతూ, ప్రజల సమస్యలకు శక్తివంతమైన వేదికగా ఈ పార్టీ నిలుస్తుందని తెలిపారు. కవిత నాయకత్వంలో ఈ రాజకీయ వేదిక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రభావవంతమైన శక్తిగా ఎదుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారు విమర్శలు గుప్పిస్తూ, అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు కూడా ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల తరఫున గట్టిగా నిలబడే నాయకత్వంగా కవిత ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళల పాత్రతో కొత్త రాజకీయ మార్పు ఈ పార్టీ కేవలం రాజకీయ వేదిక మాత్రమే కాకుండా, సమాజంలో మార్పును తీసుకువచ్చే ఉద్యమంగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ, వారి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి నూతన దిశను చూపించడమే లక్ష్యమని తెలిపారు.
"ఇప్పటివరకు అవకాశాలు దక్కలేదని బాధపడిన రోజులు ముగిశాయి. ఇకపై అవకాశాలను స్వయంగా సాధించుకునే దిశగా ముందుకు వెళ్లాలి. కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహించే మహిళలు రాష్ట్రాన్ని కూడా సమర్థంగా నడిపించగలరు. ఒక మహిళ ముందుకు వస్తే కుటుంబం మారుతుంది, అనేక మహిళలు ముందుకు వస్తే సమాజం మారుతుంది" అని పేర్కొన్నారు.
మేడ్చల్ సభ విజయవంతం చేయాలని పిలుపు ఈనెల 25న మేడ్చల్ పరిధిలోని మునీరాబాద్ వద్ద ఉన్న అద్వయ కన్వెన్షన్‌లో జరగనున్న నూతన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిలపలని కోరారు. ఈ సమావేశంలో జి. ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రోడ్-2 భూసేకరణకు ఊపందించిన గ్రామసభలు

**- రైతుల సానుకూల స్పందన, మెరుగైన పరిహారం డిమాండ్**






**(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) ఏప్రిల్ 4:-**శనివారం చేవెళ్ల డివిజన్ పరిధిలో రేడియల్ రోడ్-2 ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి కీలకమైన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో షాబాద్ మండలంలోని షాబాద్, మిడ్డెగూడ, కేశవగూడ, సంకేపల్లి, నాగర్‌కుంట మరియు భోనగిరిపల్లి గ్రామాల్లో పునరావాస పథకం పై చర్చలు జరిగాయి.
ఈ సమావేశాల్లో భూములను కోల్పోతున్న రైతులతో అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి, రేడియల్ రోడ్ ప్రాజెక్ట్ వల్ల ప్రాంత అభివృద్ధికి కలిగే ప్రయోజనాలను వివరించారు. రహదారి నిర్మాణం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. గ్రామసభలకు హాజరైన రైతులు ప్రాజెక్ట్ పట్ల సానుకూలంగా స్పందించినప్పటికీ, భూముల కోల్పోతున్నందున సరైన మరియు మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో అధికారులు రైతుల అభిప్రాయాలను గమనించి, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.
ఇదే సందర్భంలో షాబాద్ గ్రామానికి చెందిన రైతు కాల్వ రామదేవరెడ్డి (రాందేవ్ రెడ్డి) ప్రత్యేకంగా ముందుకు వచ్చి, రేడియల్ రోడ్ నిర్మాణానికి తనకు చెందిన 24 గుంటల భూమిని ప్రభుత్వం ప్రతిపాదించిన పరిహారానికి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. ఇందుకు సంబంధించిన తన సమ్మతిని లిఖితపూర్వకంగా అధికారులకు అందజేశారు.
ఈ సంఘటనతో ఇతర రైతుల్లోనూ ప్రాజెక్ట్ పట్ల నమ్మకం పెరిగిందని అధికారులు అభిప్రాయపడ్డారు. మొత్తం మీద గ్రామసభలు సానుకూల
వాతావరణంలో జరిగి, భూసేకరణ ప్రక్రియకు ముందడుగు పడినట్లు వెల్లడించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# సట్టా బజార్ జోస్యం: 3 రాష్ట్రాల్లో గెలిచేది వీరే షాకింగ్ నంబర్స్



**న్యూఢిల్లీ :**ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగుతున్న వేళ, రాజకీయ క్షేత్రంలో ఉత్కంఠ పరాకాష్టకు చేరుకుంది. అభ్యర్థుల గెలుపోటములపై సర్వే సంస్థల అంచనాలు ఒకవైపు ఉంటే, దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన 'సట్టా బజార్' అంచనాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో ఏ పార్టీ పీఠం దక్కించుకోబోతుందనే అంశంపై సట్టా బజార్ వెలువరించిన తాజా ప్రిడిక్షన్స్ చర్చనీయ ాంశంగా మారింది.అస్సాం: కమల వికాసం వైపే మొగ్గు అస్సాం రాజకీయ ముఖచిత్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోబోతున్నట్లు సట్టా బజార్ అంచనా వేస్తోంది. మొత్తం స్థానాల్లో దీటూ 94-96 స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉందని, అంటే భారీ మెజారిటీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని ఈ లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కేవలం 25-27 స్థానాలకే పరిమితం కావచ్చునని తెలుస్తోంది. అభివృద్ధి నినాదం, స్థానిక సమీకరణాలు ఎన్డీయేకు ప్లస్ పాయింట్లుగా మారే అవకాశం ఉంది.పశ్చిమ బెంగాల్: దీదీ వర్సెస్ మోదీ.. హోరాహోరీ పోరు దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తున్న పశ్చిమ బెంగాల్ సమరంలో తృణమూల్ కాంగ్రెస్ హ్యాట్రిక్ విజయం దిశగా దూసు కువె తున్నట్లు అంచనాలు వెలువ డుత న్నాయి. సట్టా బజార్ ప్రకారం, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 171-174 స్థానాలతో మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటవచ్చు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీ గట్టి పోట నిస్తూ 116-119 స్థానాల్లో జెండా ఎగురవేసే ఛాన్స్ ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ తన బలాన్ని గణనీయంగా పెంచు కుంట ున్నప్పటికీ, పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన బలం టీఎంసీకే ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.
దక్షిణాది రాష్ట్రం కేరళలో ఎప్పుడూ ఉండే 'ప్రత్యామ్నాయ పాలన' సంప్రదాయం ఈసారి కూడా కొనసాగేలా కనిపిస్తోంది. సట్టా బజార్ అంచనాల ప్రకారం.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ స్వల్ప ఆధిక్యంతో 72-74 స్థానాలను దక్కించుకుని అధికారం వైపు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత అధికార కూటమి ఎల్డీఎఫ్ 64-66 స్థానాలతో గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ, రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం సవాలుగా మారేలా ఉంది. రెండు కూటముల మధ్య కేవలం 8 నుంచి 10 స్థానాల తేడా మాత్రమే ఉండటం గమనార్హం. సాధారణంగా సట్టా బజార్ అంచనాలు క్షేత్రస ్థాయిలో ఉన్న సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తాయి. అయితే, ఇవి అధికారికమైనవి కావు. అస్సాంలో ఏకపక్షంగా ఉన్న అంచనాలు, బెంగాల్ మరియు కేరళలో మాత్రం 'నెయిల్ బైటింగ్' ఫినిషింగ్‌ను సూచిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల నాటికి ఓటర్ల నాడి మారే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం మాత్రం అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు పతాక స్థాయికి చేరిందని స్పష్టమవుతోంది.

# బెంగాల్ లో మారుతున్న సీన్, అధికారం పక్కా వారిదే - తేల్చేసిన ప్రముఖ సర్వే




**పశ్చిమ బెంగాల్:**పశ్చిమ బెంగాల్ లో గెలుపు ఎవరిది. పోలింగ్ తేదీలు సమీపిస్తున్న వేళ రాజకీయంగా ఈ చర్చ ఆసక్తిని పెంచుతోంది. బెంగాల్ లో ఎలాగైనా అధికారం నిలబెటు ్కోవా లని మమత.. ఈ సారి కాషాయం జెండా ఎగుర వేయాలని బీజేపీ పట్టుదలతో ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ ముందు నుంచే రెండు వైపులా రాజకీయంగా ఉద్రిక్తంగా మారింది. ఇక.. ప్రచారంలో ఇరు పక్షాలు హోరా హోరీగా తల పడుతున్నారు. అయితే, బెంగాల్ లో ప్రజలు ఎవరి వైపు... అధికారం ఎవరికి దక్కుతుందనే అంచనాలను ప్రముఖ సర్వే సంస్థ వెల్లడించింది.పశ్చిమ బెంగాల్ లో మమత వర్సస్ బీజేపీ పోరు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. 2021 లోనే ఈ రెండు పక్షాల మధ్య రాజకీయ యుద్ధం తారా స్థాయిలో జరిగింది. అప్పటి నుంచే 2026 ఎన్నిక లే లక్ష్యంగా రెండు వైపులా వ్యూహాలు అమలు చేసారు. మమతా తన పాలన వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారనే ధీమాతో ఉన్నారు. అయితే, చొరబాట్లు.. ప్రభుత్వం పైన వ్యతిరేకత.. హిందుత్వ అజెండా తమకు కలిసి వస్తుందని బీజేపీ లెక్కలు వేస్తోంది. ప్రధాని మోదీ సహా ముఖ్య నేతలంతా బెంగాల్ లో ప్రచారం కోసం ప్రత్యేక వ్యూహాలు సిద్దం చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ తరువాత మమతకు అనుకూలంగా ఉన్న పలువురు అధికారులను బదిలీ చేసారు. కాగా.. బెంగాల్ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ఏంటనేది ప్రముఖ సర్వే సంస్థ చాణక్య స్ట్రాటజీస్ వెల్లడించింది. గతం లో ఈ సంస్థ వెల్లడించిన అంచనాలకు తగినట్లుగా దాదాపుగా ఫలితాలు వెల్లడ య్యాయి.భారీగా పెరగనున్న బీజేపీ సీట్లు.. గెలుపు మాత్రంఇక, ఈ సారి ఎన్నికల్లో హోరా హోరీ పోరు ఉన్నా... బెంగాల్ ఓటర్లు మమతకే పట్టం కట్టడం ఖాయమని ఈ సర్వే తేల్చేసింది. బెంగాల్ లో నాలుగు ప్రాంతాల లెక్కన ఈ సర్వే అన్ని వయసు .. వర్గాల వారీగా నిర్వహి ంచింది. అందులో మమతకు చెందిన టీఎంసీ 15-165 స్థానాలు గెలిచే అవకాశం ఉందని అంచనాగా వెల్లడించింది. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీలో 146 మేజిక్ ఫిగర్. కాగా, బీజేపీకి 110-115 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. కాంగ్రెస్ కు 5-8, ఇతరులకు 4-6 వరకు వచ్చే అవకాశం ఉందని వివరించింది. మమత ద్వారానే పశ్చిమ బెంగాల్ గుర్తింపు కొనసాగుతుందని మెజార్టీ ప్రజలు భావిస్తున్నట్లు సర్వేలో తేలింది. ప్రధాని మోదీ, అమిత్ షా మినహా స్థానిక నాయకత్వం పైన బెంగాల్ ప్రజల్లో ఆదరణ కనిపించటం లేదు. బీజేపీ లో ముఖ్య నేతల అంతర్గత కలహాలు పార్టీకి నష్టం చేస్తున్నాయి. దీంతో.. మరోసారి ఖచ్చితంగా మమతా బెనర్జీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం వెల్లడించింది.

# ధర చూస్తే గుండె గుభేల్ డ్రైవర్ల కన్నీటి గాథ



**న్యూఢిల్లీ :**దేశంలో ఇంధన సెగలు సామాన్యుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా ఆటో ఎల్పీజీ కొరత ఇప్పుడు పెను సంక్షోభానికి దారితీసింది. గ్యాస్ బంకుల వద్ద కిలోమీటర్ల కొద్దీ బారులు తీరిన వాహనాలు, ఖాళీ బోర్డులు చూస్తుంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. అటు ధరల భారం, ఇటు నిండుకున్న నిల్వలతో ఆటో డ్రైవర్ల బతుకు చిత్రం ఛిన్నాభిన్నమవుతోంది.ప్రస్తుతం ఆటో ఎల్పీజీ అవుట్‌లెట్లన్నీ వెలవెలబోతున్నాయి. టోటల్ గ్యాస్ వంటి ప్రముఖ ప్రైవేటు అవుట్‌లెట్లు పూర్తిగా మూతపడగా, సూర్య గ్యాస్, సూపర్ గ్యాస్ బంకుల్లో మధ్యాహ్నానికే 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీ, భారత్ పెట్రోలియం బంకుల వద్ద మూడు కిలోమీటర్ల మేర క్యూలు ఉన్నప్పటికీ, గంటల తరబడి వేచి చూసిన డ్రైవర్లను చివరకు సిబ్బంది వెనక్కి పంపుతు న్నారు. సరఫరా గొలుసు పూర్తిగా తెగిపోవడమే ఈ దుస్థితికి కారణమని తెలు స్తోం ది.ఆకాశాన్నంటిన ధరలు.. రెట్టింపైన భారం ఒకప్పుడు లీటరుకు కేవలం రూ.58 ఉన్న ఎల్పీజీ ధర, ఇప్పుడు చుక్కలను తాకుతోంది. ప్రభుత్వ ఏజెన్సీలు రూ.85కు విక్రయిస్తుంటే, ఇదే అదునుగా భావించిన ప్రైవేటు సంస్థలు ఏకంగా రూ.120 నుంచి రూ.125 వరకు వసూలు చేస్తున్నాయి. "లీటరుకు రూ.125 చెల్లించాల్సి వస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే కడుపు నింపుకోవడానికి ఆటోలను అమ్ముకోవాల్సిందే" అని డ్రైవర్ శంక్రే గౌడ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ధరతో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు కంటే ఎక్కువ భారం పడటం ఆటో కార్మికులను అప్పుల ఊబిలోకి నెడుతోంది.స్టాక్ ఎప్పుడు వస్తుందో తెలియక గ్యాస్ స్టేషన్ నిర్వాహకులు కూడా చేతులెత ్తేస్తున్నారు. "గత మూడు రోజులుగా మా వద్ద అసలు స్టాక్ లేదు. వారానికి నాలుగు టన్నులు వచ్చే సరఫరా కాస్తా రెండు టన్నులకు పడిపోయి, ఇప్పుడు పూర్తిగా నిలిచిపోయింది" అని ప్రైవేటు గ్యాస్ స్టేషన్ మేనేజర్ చేతన్ గౌడ తెలిపారు. ఉదయం 5 గంటల నుండే డ్రైవర్లు బంకుల వద్ద నిరీక్షిస్తున్నా, ఫలితం ఉండటం లేదు. కనీసం ఐదు లీటర్లు దొరికితే చాలు అన్నట్లుగా డ్రైవర్లు మారుతున్నాయి.

# ఇదేందయ్యా ఇది.. వెక్కి వెక్కి ఏడుస్తున్న పోలీసులు..



**న్యూఢిల్లీ :**సాధారణంగా పోలీసు శాఖలో బదిలీలు అనేవి ఒక సాధారణ ప్రక్రియ. అధి కారులు ఒక చోటు నుంచి మరోచోటుకు వెళ్లడం సహజం. అయితే జరిగిన ఒక సంఘటన మాత్రం అందరినీ కదిలించింది. ఎస్పీ సందర్భంగా పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా పోలీసులు కన్నీ ళ్లు పెట్టుకోవడం అరుదైన ఘటనగా నిలి చింది.కాగా ఈ వీడ్కోలు సందర్భంగా తీసిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పోలీసులే తమ అధికారి వెళ్లిపో తున్నారని భావోద్వేగానికి లోనై ఏడ వడం చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ దృశ్యాలు చూసిన నెటిజన్లు కూడా ఆయ నపై ఉన్న గౌరవాన్ని గుర్తిస్తున్నారు. అయితే ఎక్కువగా స్కూల్ టీచర్లు బదిలీ అయినప్పుడు విద్యార్థులు కన్నీటి పర్యంతం అవుతూ ఉంటారు. కానీ ఈ తరహా ఘటనలు చోటు చేసు కోవడం అరుదు అంటూ వ్యాఖ్యాని స్తునా ్నరు.ఇటీవల పోలీస్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. ఈ క్రమంలో 11వ పీఏసీ బెటాలియన్ కమాండర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో రాంపూర్ ఎస్పీగా నియమించారు. ఒక కఠినమైన పోలీసు అధికారి మాత్రమే కాకుండా, మానవత్వం ఉన్న నాయకుడు కూడా. నేరగాళ్లపై కఠినంగా వ్యవహ రించిన ప్పటికీ, తన సిబ్బందితో ఎంతో ఆత్మీయంగా మెలిగేవారు. ఈ లక్షణం ఆయనను ఇతరుల నుం చి ప్రత్యేకంగా నిలిపింది.తన సేవా కాల లో 45కి పైగా ఎన్‌కౌంటర్లకు నాయకత్వం వహించారు. నేరాల నియంత్రణలో ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చాయి.

# తమిళనాట కొత్త లెక్కలు, సైలెంట్ సపోర్ట్ సంచలనం ఖాయం..ప్రముఖ సర్వే రిపోర్ట్



**తమిళనాడు:**తమిళనాడు ఎన్నికలు హోరా హోరీగా మారాయి. త్రిముఖ పోరులో గెలుపు ఇప్పుడు అధినేతల కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. రెండు ప్రధాన కూటములతో తొలి సారి ఎన్నికల బరిలోకి దిగిన హీరో - విజయ్ పార్టీ ఢీ కొడుతోంది. విజయ్ గెలిచే సీట్లు.. ఓట్ల పైన భారీ అంచనాలు ఉన్నాం యి. ఇక్కడ గెలుపు కోసం బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఇదే సమయంలో ప్రముఖ సర్వే సంస్థ ఎన్నికల్లో ఎవరిని గెలుపు వరిస్తుందనేది పూర్తి విశ్లేషణలతో తాజా అంచనాలను వెల్లడించింది. విజేత ఎవరో తేల్చేసింది.

# గాయపడ్డ సింహంలా రాఘవ్ చద్దా.. ఆప్ ఆరోపణల వెనుక భారీ కుట్ర



**న్యూఢిల్లీ :**ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తనపై చేస్తున్న ఆరోపణలపై ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. రాజ్యసభలో పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి ఆయనను తొలగించిన తర్వాత ఆప్ నేతలు చేసిన విమర్శలను రాఘవ్ చద్దా కొట్టిపా రేశారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన వీడియోలో.."నేను గాయపడ్డాను.. అంద కే మరింత ప్రమాదకారిని (ఘాయల్ హూ, ఇస్లియే ఘాతక్ హూ)" అంటూ ఇటీవల విడుదలైన 'ధురంధర్ 2' సినిమా డైలాగ్‌తో పార్టీకి రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.ఆ ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలు తనపై ఆప్ చేస్తున్న ఆరోపణలన్నీ కుట్రపూరితమని రాఘవ్ చద్దా మండిపడ్డారు. ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేసినప్పుడు తాను సభలోనే కూర్చుంటున్నానన్న ఆరోపణను ఆయన తీవ్రంగా ఖండించారు. పార్లమెంటులో ప్రతిచోటా సీసీటీవీ కెమెరాలు ఉంటాయని, తాను వాకౌట్ చేయని ఒక్క సందర్భాన్ని చూపించినా సరేనని సవాల్ విసిరారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం కాదు కాబట్టే, తాను వాస్తవాలను బయటపెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.
సంతకాల వివాదంపై క్లారిటీచీఫ్ ఎలక్షన్ కమిషనర్ అభిశంసన తీర్మానంపై సంతకం చేయడానికి నిరాకరించానన్న వార్తల్లో నిజం లేదని రాఘవ్ చద్దా స్పష్టం చేశారు. అసలు ఆప్ నుంచి ఏ నాయకుడు కూడా తనను ఈ తీర్మానంపై సంతకం చేయమని అడగలేదని ఆయన వెల్లడించారు. పైగా ఆప్ ఉన్న 10 మంది ఎంపీల్లో 6 లేదా 7 మంది దానిపై సంతకాలు చేయలేదని, కేవలం తనను మాత్రమే టార్గెట్ చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. కేవలం 50 మంది సంతకాలు ఉంటే సరిపోయే దానికి తనను బాధ్యుడిని చేయడం విడ్డూరమని రాఘవ్ చద్దా పేర్కొన్నారు. ప్రజా సమస్యలే నా ప్రాధాన్యతతాను పార్లమెంటుకు వెళ్లింది అరుపులు, కేకలు వేయడానికి లేదా మైకులు విరగ్గొట్టడానికి కాదని, ప్రజా గొంతుకగా నిలవడానికని రాఘవ్ చద్దా గుర్తు చేశారు. గత నాలుగేళ్లలో తాను జీఎస్టీ, ఆదాయపు పన్ను, పంజాబ్ నీటి సమస్య, ఢిల్లీ వాయు కాలుష్యం, ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు వంటి అనేక కీలక అంశాలను లేవనెత్తానని వివరించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని రుతుక్రమ ఆరోగ్యంపై కూడా తాను సభలో చర్చించానని ఆయన పేర్కొన్నారు.నిజం త్వరలోనే బయట పడుతుంది..పన్ను చెల్లింపుదారుల డబ్బుతో నడిచే పార్లమెంటులో తాను అర్థవంతమైన చర్చలు జరపడానికి ప్రయత్నించానని, హంగామా చేయడానికి కాదని రాఘవ్ చద్దా అన్నారు. తన ట్రాక్ రికార్డును ఎవరైనా తనిఖీ చేసుకోవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చివరగా తనపై అబద్ధపు ప్రచారం చేస్తున్న వారిని వదిలిపెట్టనని, ప్రతి అబద్ధాన్ని బట్టబ యలు చేస్తానని హెచ్చరించారు. "నేను గాయ ్పడ్డాను, అందుకే అత్యంత ప్రమాదకారిగా మా రాను" అంటూ తన పోరాటం కొన సాగుతుందని రాఘవ్ చద్దా స్పష్టం చేశారు.

# యూపీ రైల్వే నెట్వర్క్ పై షాకింగ్ ఎటాక్ ప్లాన్.. ఉగ్రకుట్ర భగ్నం



**ఉత్తర్‌ప్రదేశ్ :**ఉత్తర్‌ప్రదేశ్‌లో పోలీసులు ఒక ఉగ్రమూక కుట్ర భగ్నం చేసి పెను ప్రమాదం నుండి కాపాడారు. యూపీలో భద్రతా వ్యవస్థ అప్రమత్తంగా పనిచేసిన ఫలితంగా ఒక ప్రమా దకర ఉగ్రవాద ముఠా కుట్రను పోలీసులు తాజాగా భగ్నం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని కీలక నగ రాలైన లఖ్‌నవూ, గజియాబాద్ ప్రాంతాల్లో రైల్వే రవాణాను లక్ష్యంగా చేసుకుని భారీ విధ్వం సానికి ఈ ముఠా ప్రణాళికలు రచించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.పాకిస్థాన్ నిఘా సంస్థ అయిన సంబంధాలున్న ఉగ్రమూక అరెస్ట్ఎ ాోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ము ఠాకు పాకిస్థాన్ నిఘా సంస్థ అయిన సంబం ధాలు ఉన్నట్లు స్పష్టమైంది. విదేశాల నుంచి నిధులు అందుకుంటున్న ఒక అనుమానాస్పద సంస్థ వీరికి ఆర్థిక, సాంకేతిక సహాయం అందించినట్లు కూడా అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా వీరు రైల్వే నెట్వర్క్ ను టార్గెట్ చేసుకున్నారు. రైల్వే వ్యవస్థను దెబ్బతీసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం వీరి ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.రైల్వే స్టేషన్ సమీపంలోని సిగ్నల్ బాక్స్ లక్ష్యంగా ఎటాక్ ప్లాన్ఈ కుట్రలో భాగంగా లఖ్‌నవూ రైల్వే స్టేషన్ సమీపంలోని సిగ్నల్ బాక్స్‌ను లక్ష్య ంగా చేసుకుని దాడి చేయాలని ప్రయ త్నిస్తున్న క్రమంలో పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మీరట్ కు చెందిన ప్రధాన నిందితుడు సాకిబ్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకునా ్నరు. వారి వద్ద నుంచి అనేక కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పాకిస్తాన్ హ్యాండ్లర్ లకు రైల్వే నెట్వర్క్ ఫోటోలుఈ ఉగ్ర వాదుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాకిబ్ మరియు అతని సహచ రులు దాడులకు ఎంపిక చేసిన ప్రదేశాల ఫోటోలు, వీడియోలు సేకరించి, వాటిని పాకిస్థాన్‌లో ఉన్న హ్యాండ్లర్లకు పంపి స్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదనంగా, ఆ ప్రాంతాల్లోని భద్రతా ఏర్పాట్లు, రైల్వే కార్యకలాపాలపై తాజా సమాచారం కూడా వారికి అందజేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.ఈ ఘటనతో రాష్ట్రంలో భద్రతా వ్యవస్థ మరింత కట్టుదిట్టం చేయబడింది. ఈ క్రమంలో అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది రైల్వే స్టేషన్లు, ముఖ్య ప్రజా ప్రదేశాల్లో తనిఖీలు పెంచారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. మొత్తానికి, పోలీసుల వేగవంతమైన చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పొచ్చు. ఈ ఘటన ఉగ్రవాద నెట్వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది. ఇంకా ఉగ్రవాద నెట్వర్క్ చాపక్రింద నీరులా ఉందన్న దానికి ఊతం ఇస్తుంది.

# ఉచిత విద్యుత్, రూ. 25,000 ప్రసూతి సాయం: ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టిన విజయ్



**తమిళనాడు :**తమిళగ వెట్రి కజగం వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ నేడు శనివారం పుదుచ్చేరిలో తన పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారీ సమావేశాన్ని నిర్వహించారు. పుదుచ్చేరిపై వరాల జల్లు కురిపించారు. అనేక వాగ్దానాలు చేశారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరికి పూర్తి రాష్ట్ర హోదా సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర హోదా వస్తే లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం లేకుం డా పాలన సాగుతుందని స్పష్టం చేశారు. తట్టన్‌చావడిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో విజయ్ మాట్లాడారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల్లో విజిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టీవీకే అధికారంలోకి వస్తే, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందని తేల్చి చెప్పారు. విజయ్ తమ మేనిఫెస్టోలో పలు కీలక హామీలను ప్రకటిం చారు. తల్లులకు రూ. 25,000 ప్రసూతి సహా యాన్ని అందిస్తామని తెలిపారు.
కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిప్రభుత్వంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం 100 శాతం పంటల బీమా, మత్స్య కారులకు లీటరు డీజిల్ పై రూ. 20 సబ్సిడీని ఇస్తామని వాగ్దానం చేశారు. వైద్య ఖర్చుల భా రాన్ని తగ్గించేందుకు రూ. 25 లక్షల వైద్య బీమా పథకాన్ని ప్రవేశపెడతామని విజయ్ వివరించారు. బీపీఎల్ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాను హామీ గా ఇచ్చారు.పుదుచ్చేరిలో ఆధునిక కళలు, సైన్స్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని, తద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు విజయ్. ప్రతిపక్ష కాంగ్రెస్-డీఎంకేది గందరగోళ కూటమిగా అభివర్ణించారు. అధికారంలో ఉన్న ఏఐఎన్ఆర్సీ-బీజేపీ కూటమిపై నిప్పులు చెరిగారు. అవసరం కోసం ఏర్పడిన బంధంగా అభివర్ణించారు.రేషన్ షాపుల పరిస్థితిని ప్రస్తావించారు విజయ్. బియ్యం మినహా అన్ని నిత్యావసర సరకుల సరఫరా ఎప్పుడో నిలిచిపోయిందని విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క బియ్యం తప్ప ఇంకేమీ లభించట్లేదని గుర్తు చేశారు. రేషన్ షాపులకు నెలవారీ అద్దె చెల్లించకపోవడంతో పాఠశాలల నుండి బియ్యం పంపిణీ జరుగుతోందని విజయ్ ఆరోపించారు. రేషన్ షాపుల ఉద్యోగులకు అయిదేళ్లుగా జీతాలు అందలేదని పేర్కొన్నారు.మైనారిటీలతో సహా సమాజంలోని ప్రతి వర్గానికి భద్రత అవస రమని విజయ్ పునరుద్ఘాటించారు. మైనారిటీల ముసుగులో లేదా మైనారిటీలకు వ్యతిరేకంగా ఏర్పడిన రాజకీయ కూటములను నమ్మవద్దని సూచించారు.

# భారత్ కు పాక్ వార్నింగ్: ఇళ్లల్లోకి చొరబడి చంపుతాం..



**న్యూఢిల్లీ :**భారత్-పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో మళ్ళీ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పహ ల్గామ్ ఉగ్రదాడి జరిగి ఏడాది పూర్తికాకముందే పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన అత్య ంత వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. భవిష్యత్తులో యుద్ధం అం టూ వస్తే.. ఏకంగా భారతీయుల ఇళ్లల్లోకి చొర బడి చంపేస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు పాక్ దిగజారుడుతనానికి నిదర్శనంగా నిలు స్తు న్నాయి.కేరళలో జరిగిన ఒక ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ఏప్రిల్ 2025లో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీ కారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావించారు. కేవలం 22 నిమిషాల్లోనే పాకిస్తాన్‌ను భారత్ మోకాళ్లపై నిలబెట్టిందని, ఉగ్రవాద స్థావరాలను మట్టికరి పించామని ఆయన గుర్తుచేశారు. ఒకవేళ పొరుగుదేశం మళ్ళీ ఏదైనా సాహసానికి ఒడి గడితే, ఈసారి అంతకు మించిన 'అపూర్వమైన, నిర్ణయాత్మకమైన' చర్య ఉంటుందని ఆయన హెచ్చరించారు. అప్పట్లో ప్రాధేయపడి కాల్పుల విరమణ కోరుకున్న పాకిస్తాన్.. ఇప్పుడు ఆ చేదు జ్ఞాపకాన్ని మర్చిపోయి మళ్ళీ విర్రవీ గుతుం డటం గమనార్హం.పశ్చిమాసియా సాకుతో పాక్ కుతంత్రాలు..ప్రస్తుతం పశ్చిమా సియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఆస రాగా చేసుకుని, భారత్‌పై ఒత్తిడి పెంచాలని పాక్ భావిస్తోంది. అయితే, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇప్పటికే పాక్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. "పశ్చిమాసియా ఉద్రి క్తతల సాకుతో పాక్ ఏ చిన్న తప్పు చేసినా, ఈసారి భారత్ ఉంటుంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# కనెక్షన్ కావాలా ఈ నంబర్లకు కాల్ చేస్తే చాలు

అమరావతి :గృహావసర గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల, బుకింగ్ సమయంలో ఎదురయ్యే జాప్యం, డెలివరీ ఇబ్బందులతో సతమత మవుతున్న సామాన్యులకు పిఎన్‌జీ ఒక అద్భుతమైన ప్రత్యా మ్నాయంగా మారుతోంది. వినియో గదారుల కష్టాలను గుర్తించిన హిందుస్థాన్ పెట్రో లియం భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ద్వారా నేరుగా ఇంటికే పైపుల ద్వారా గ్యాస్ సరఫరా చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ కనెక్షన్ పొందా లనుకునే వారి కోసం తాజాగా హెల్ప్‌లైన్ నంబర్లను విడుదల చేసింది.సాధారణ ఎల్‌పీజీ సిలిండర్ల వాడకంలో గ్యాస్ ఎప్పుడు అయిపోతుందోనన్న ఆందోళన ప్రతి ఇంట్లోనూ ఉంటుంది. కానీ పీఎన్‌జీ కనెక్షన్‌తో ఆ అవసరం ఉండదు. నిరంతరం గ్యాస్ సరఫరా అవుతూనే ఉంటుంది. పైగా ఇది ఎల్‌పీజీ కంటే సురక్షితమైనది. గాలి కంటే తేలికగా ఉండటం వల్ల లీకేజీ జరిగినా ప్రమాద తీవ్రత చాలా తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, సిలిండర్ల మాదిరిగా ముందుగా డబ్బు చెల్లించాల్సిన పని లేకుండా, వాడుకున్న గ్యాస్‌కు మాత్రమే నెలాఖరున బిల్లు కట్టే సౌలభ్యం ఇందులో ఉంది.కొత్త కనెక్షన్ కోసం సంప్రదించాల్సిన నంబర్లు:భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. కొత్త కనెక్షన్ కోసం ఆసక్తి గల వారు ఈ కింది నంబర్లను సంప్రదించవచ్చు..




ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడం, వాణిజ్య సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో పీఎన్‌జీకి మారడం ఆర్థికంగా నిపుణులు సూచిస్తున్నారు.

# విభిన్న వాతావరణం, అటు వడగాల్పులు ఇటు వర్షాలు.. తాజా హెచ్చరికలు


అమరావతి :తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం అనూహ్యంగా మారుతోంది. విభిన్న పరిస్థితులు కొనసా గుతున్నాయి. కొన్ని జిల్లాల్లో వడగాల్పులు ఉంటే.. మరి కొన్ని జిల్లాలకు వర్షం ముప్పు పొంచి ఉంది. పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం పూట ఎండలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదు అవుతున్నాయి. ఇదే సమయంలో పలు జిల్లాల్లో రానున్న రెండు రోజులు పిడుగులు.. ఈదురు గాలులతో పాటుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా హెచ్చరికలు జారీ అయ్యాయి.తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బయట తిరగాలటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వడగాడ్పుల కారణంగా జనం అస్వస్థతకు గురవుతున్నారు. మండే ఎండలతో అల్లాడిపోతున్న వేళ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి, ఆవర్తన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. శని, ఆది సోమవారాల్లో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, సంగారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.వాతావరణ శాఖ తాజా హెచ్చరికలుఅదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే



అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. ఇక, శనివారం 73 మండలాల్లో తీవ్రవడగాలులు, 17 మండలాల్లో వడగాలులు, ఆదివారం 32 మండలాల్లో తీవ్రవడగాలులు, 21 మండలాల్లో వడగాలులు వీస్తాయని తాజ ాగా వెల్లడించారు. ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. రేపు శ్రీకాకుళం జిల్లాలో 16, విజయనగరం 24, పార్వతీపురంమన్యం 15, అల్లూరి 3, పోలవరం 9, అనకాపల్లి 2, కాకినాడ 3, తూర్పు గోదావరి 1 మండలాల్లో తీవ్రవడగాలులు(73) వీచే అవకాశం ఉందని చెప్పారు. అలాగే శ్రీకాకుళం 2, పోలవరం 2, అనకాపల్లి 1, కాకినాడ 2, తూర్పుగోదావరి 3, ఏలూరు 4, ఎన్టీఆర్ 1, పల్నాడు 2 మండ లాల్లో వడగాలులు(17) ప్రభావం చూపను న్నట్లు తెలిపారు. శనివారం మన్యం(జి) భామినిలో 41.8లీజ, చిత్తూరు(జి) రాయలపేట లో 41.4లీజ, అనకాపల్లి(జి) నాతవరంలో 40.9లీజ, శ్రీకాకుళం(జి) జి.సిగడాంలో 40.5లీజ, నంద్యాల (జి) ఆలమూరు, కడప( జి) బద్వేల్ లో 40.4లీజ, ఏలూరు(జి) ధరా జీగూడెం, తిరుపతి(జి) రేణిగుంట, విజయ నగరం(జి) రాజాంలో 40.3లీజ, కృష్ణా(జి) కంకిపాడులో 40.1లీజ, కర్నూల ు(జి) తోవి 40లీజ చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

# చట్టం చేయడంతో అమరావతి అంశం ముగిసినట్టు కాదు- అసలు సమస్యలు ఇప్పుడే: సాయిరెడ్డి


అమరావతి:రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించిన అనంతరం పలు కీలక పరిణామాలు చోటు చేసుకు ంటోన్నాయి. లోక్ సభ ఆమోదించిన సమ యంలో మావిగన్ ప్రతిపాదనను తెరమీదికి తీసుకొచ్చారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరు (మావిగన్) ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు.అదే సమయంలో వైఎస్ఆర్సీపీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు వీ విజయసాయిరెడ్డి తెర మీదికి



వచ్చారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా రాజకీయంగా మాత్రమే పరిష్కారమైన అంశ మని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. అమ రావతికి చట్టబద్ధత కల్పించడానికి ఉద్దేశించిన ఏపీ పునర్విభజన చట్టం లోక్ సభలో ఆమోదం పొందినా న్యాయపరంగా ఎదురయ్యే సవాళ్లు చిక్కుల గురించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అమరావతికి లోక్ సభలో చట్టబద్ధత కల్పించడంతో ఈ సమస్య ముగిసినట్టు కాదని సాయిరెడ్డి అన్నారు. లీగల్ గా ఎన్నో ప్రాబ్లమ్స్ ఉన్నాయనీ వివరించారు. చట్టంగా రూపు దాల్చినప్పటికీ భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు ఎదరవుతాయని అభిప్రాయపడ్డారు. వీటిని నివారించడానికి చంద్రబాబు తాను సూచించిన అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం ఆరు అంశాలతో కూడిన ట్వీట్ ను కొద్దిసేపటి కిందటే పోస్ట్ చేశారు సాయిరెడ్డి.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ద్వారా అమరావతిని ఏపీ రాజధానిగా నిర్ణయించడం తీవ్ర చట్టపరమైన సమస్యలు కలిగి ఉందని, ఇందులో ప్రధానమైనది- రాజధానిని నిర్ణయించే అధికారం రాష్ట్రానికే ఉంటుందని 2020లో ఏపీ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే స్పష్టం చేసిందని సాయిరెడ్డి గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 3, 4 పునర్వ్యవస్థీకరణకు మాత్రమే అనుమతిస్తాయే గానీ శాశ్వత రాజధానిని నిర్ణయించడానికి కాదని ఆయన పేర్కొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో పొరపాట్లు, ఆ రెండు సబ్జెక్టుల్లో మార్కుల యాడింగ్


అమరావతి :పదో తరగతి పరీక్షల్లో కొన్ని ప్రశ్నల్లో పొరపాట్లు దొర్లాయి. దీంతో, ఈ ప్రశ్నల పైన ప్రభుత్వానికి పేరెంట్స్ నుంచి విన తులు అందుతున్నాయి. తమ పిల్లలకు మా ర్కులు తగ్గే అవకాశం ఉందని ప్రభుత్వానికి నివే దించారు. దీంతో, పొరపాట్లు దొర్లిన రెండు సబ్జెక్టుల్లో మార్కులు కలపాలని తాజాగా ఎసె స్సీ బోర్డు ప్రాథమి కంగా నిర్ణయించారు. ఇంగ్లీషు.. హిందీ పరీక్షల్లో కలపాల్సిన మార్కుల పైన నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ మా ర్కులు కలిపే విధంగా పైన బోర్డు అధికారికం గా ఈ రోజు స్పష్టత ఇవ్వనుంది.పదో తరగతి



ఇంగ్లీషు ప్రశ్నా పత్రం కఠినంగా ఇవ్వటంతో పాటుగా కొన్ని ప్రశ్నలు బ్లూ ప్రింట్ కు విరుద్దంగా వచ్చాయని ఉపాధ్యాయులు.. విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతితో కూడిన ఏపీ కొత్త మ్యాప్ వచ్చేసింది.. తేడాలు సుస్పష్టం

అమరావతి :ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ లోక్ సభలో బిల్లు ఆమో దం పొందిన అనంతరం రాష్ట్రంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం మ్యాప్ లో సైతం భారీ మా ర్పులు సంభవించాయి. రాజధానిగా అమరా వతిని గుర్తిస్తూ ప్రభుత్వం కొత్త మ్యాప్ ను విడుదల చేసింది. ఇటీవల ప్రకటించిన కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. రాష్ట్ర రాజధానిగా అమరావతి అని స్పష్టంగా పేర్కొంది.దీంతో పాటు కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. ప్రకాశం జిల్లా మార్కాపురం, పశ్చిమ గోదావరి- ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను తీసుకుని పోలవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ రెండూ కూడా కొత్త మ్యాప్ లో ఉన్నాయి. ఆయా జిల్లాల సరిహద్దులను వేరు చేస్తూ మ్యాప్ రూపుదిద్దుకుంది. అలాగే గుంటూరు, కృష్ణా,



ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాన్ని రాజధాని అమరావతి ప్రాంతంగా గుర్తిం చారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి, వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పున ర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబు తోంది. విభజన అనంతరం 13 జిల్లాల ఏపీ ఏర్పాటైంది. వైఎస్ జగన్ హయాంలో ఇది 26 జిల్లాలుగా మారి ంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో పెరిగింది.

# తిరుమలలో సేవలు, దర్శనం, గదులు పొందాలంటే అమల్లోకి కొత్త విధానం



తిరుమల:తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవుల వేళ భక్తుల రద్దీకి అనుగ ుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. భక్తులకు దర్శనం.. సేవల విషయంలో సాంకేతికత వినయోగం దిశగా టీటీడీ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే క్యూ లైన్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా వేగంగా దర్శనం జరిగేలా ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో.. ఇక తిరుమలలో వెలుగులోకి వస్తున్న మోసాలకు చెక్ పెడుతూ... సేవలతో సహా.. దర్శనం - వసతి కల్పనలో టీటీడీ ఇక నుంచి కొత్త విధానం అమలుకు సిద్దం అవుతోంది.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, గదుల కేటాయింపు సహా దర్శన టికెట్లకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ప్రస్తుతం భక్తుల ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకు ంటోంది. అయితే.. కొందరు ఈ కార్డుల విష యంలో అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో ఆధార్ వాస్తవికతను నిర్ధారిస్తే తప్ప.. అవి అసలో.. నకిలీవో.. తెలిసే అవకాశం లేదు. కానీ, ఆధార్ కార్డుల వాస్తవికతను గుర్తిం చే వ్యవస్థ టీటీడీ వద్ద లేదు. ఈ నేపథ్య ంలో ముఖ గుర్తింపు(ఫేస్ రికగ్నిషన్)తోపాటు, ఆధార్ నిర్ధారణ వ్యవస్థలను తీసుకురావాలని అధి కా రులు భావిస్తున్నారు. దీనికి సం బంధించి యూఐడీఏఐ సేవలు వినియో గించాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు యూఐడీఏఐ చర్చించారు.

# కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నారా లోకేష్



కర్ణాటక:కర్ణాటక రాష్ట్రంలోని సింధనూర్ లో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్డీ కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ లతో కలిసి పలు అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా హోసల్లీ క్యాంపులో నూతనంగా నిర్మించిన మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కేంద్ర మంత్రులతో కలిసి స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభిస్తూ.. విద్యా రంగంలో ఇలాంటి సంస్థలు యువతకు క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అలానే పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి నిర్వాహ కులు, స్థానిక తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్కూల్ హాస్టల్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి.. శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. అంతే కాకుండా పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన దివంగత డాక్టర్ దండమూడి రాధాకృష్ణ స్మారకార్థం నిర్మించిన 'డా. రాధాకృష్ణ కళాధామ' ఓపెన్ ఆడిటో రియంను లోకేష్ వర్చువల్‌గా ప్రారం భిం చారు. ఈ ఆడిటోరియం భవిష్య త్తులో సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలకు కేంద్రంగా నిలు స్తుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం గంగావతి రోడ్డులోని తెలుగు సంఘం కళ్యాణ మండపంలో స్వర్గీయ చీ. కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్.. కేంద్ర మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలుగు ప్రజల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కర్ణాట కలోని తెలుగు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.గత వైసీపీ హయాంలో చంద్రబాబు అరెస్ట్ సమయంలో సింధనూరు, రాయచూర్ ప్రాంతాల్లోని తెలుగు ప్రజలు చూపిన మద్దతును మంత్రి గుర్తుచేసు కున్నారు. ఇక కార్యక్రమం అనంతరం స్థానిక తెలుగు సంఘం నాయకులు మంత్రి లోకేశ్‌ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద చేశారు.

# విశాఖ- తిరుపతి అమృత్ భారత్ కు గ్రీన్ సిగ్నల్: రూట్,షెడ్యూల్, ముహూర్తం

విశాఖ:తిరుపతి ప్రయాణీకులకు రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇస్తోంది. విశాఖ నుంచి ఎంతో కాలంగా తిరుపతి కి వందేభారత్ రైలు కేటాయించాలనే డిమాండ్ పెండింగ్ లో ఉంది. అయితే, ఈ రూట్ లో వందే భారత్ స్లీపర్ కేటాయించాలనేది రైల్వే శాఖ ఆలోచన. కాగా.. తాజాగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పెరుగుతున్న ఆదరణ వేళ.. విశాఖ- తిరుపతి మధ్య కొత్తగా పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ తుది కసరత్తు చేస్తోంది. ఈ మేరకు రూట్, షెడ్యూల్ దాదాపు ఖరారైనట్లు సమాచారం.


అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయా ణికులు బ్రహ్మరథం పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తక్కువ చార్జీతో వందేభారత్ తరహా సౌకర్యాలను చేరువ చేసే లక్ష్యంతో రైల్వేశాఖ కొత్తగా పలు అమృత్‌భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. దక్షిణమధ్య రైల్వే పరిధిలో నాలుగు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రస్తుతం పరుగులు పెడుతున్నాయి. చర్లపల్లి- తిరువనంతపురం (కేరళం), చర్లపల్లి నుంచి నాగర్‌కోయిల్(తమిళనాడు)కు, ఈ నెల 18న చర్లపల్లి నుంచి అసోం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాఖ్యకు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రారంభమయ్యాయి. కాగా, ప్రయాణీకుల నుంచి ఈ రైళ్లకు వస్తున్న వంద శాతం ఆక్యుపెన్సీ కారణంగా మరో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ కోసం పలు మార్లు ఎంపీలు రైల్వే శాఖను కోరారు. హామీ ఇచ్చినా ఈ మార్గంలో వందేభారత్ పట్టాలెక్కలేదు.దీంతో, ఇప్పుడు కొత్తగా ఈ మార్గంలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వైపు అధికారులు మొగ్గు చూపుతు న్నారు. తొలుత సికింద్రాబాద్ నుంచి తిరుపతికి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలనే ప్రతిపాదన చర్చకు వచ్చింది.



వందేభారత్ రైలు ప్రస్తుతం సికింద్రాబాద్ - తిరుపతి మధ్య కొనసాగుతుంది. దీంతో, విశాఖ నుంచి నడపటం ద్వారా ప్రయోజనం ఉంటుందని.. సుదీర్ఘ కాలంగా ఆ ప్రాంత ప్రజల డిమాండ్ కొంత మేర నెరవేరుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. దీంతో.. విశాఖ - తిరుపతి మార్గంలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కించేందుకు తుది కసరత్తు జరుగుతోంది. హాల్టింగ్ స్టేషన్లు.. షెడ్యూల్ ఖరారు చేస్తు న్నారు. రెగ్యులర్ రూటులోనే ఈ రైలు కొనసాగనుంది. మే నెల రెండో వారంలో ఈ రైలును ప్రారంభించేందుకు సన్నా హకాలు చేస్తున్నారు. వచ్చే వారం ఈ కొత్త రైలు ప్రారంభం పైన అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని తెల ుస్తోంది. అమృత్ భారత్ ఎక ్స్‌ప్రెస్ రైళ్లలో తక్కువ టికెట్ చార్జీలతో పాటు భద్రత, సౌకర్యం, వేగవంతమైన ప్రయాణ అనుభవం మధ్యతరగతి ప్రయాణికులకు అందుతోంది. దీంతో.. విశాఖ నుంచి తిరుపతికి కొత్తగా ఈ రైలు అందుబాటులోకి తీసుకురావటం ద్వారా ప్రయాణీకులకు వెసులుబాటు కలగనుంది.

# సాయిరెడ్డి తాజా సంకేతాలు, తెర వెనుక

అమరావతి :విజయ సాయిరెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి. మాజీ ఎంపీ.. వైసీపీ లో కీలకంగా పని చేసిన సాయిరెడ్డి మరో సారి రాజకీయంగా చర్చకు కారణమయ్యారు. అమరావతి కేంద్రంగా ఆయన చేసిన ట్వీట్.. రాజ్య సభలో అమరావతి బిల్లు వేళ మహిళా ఎంపీ చేసిన వ్యాఖ్యల పై వైసీపీ ఎంపీలను నిలదీస్తూ సాయి రెడ్డి చేసిన సోషల్ మీడియా పోస్టింగ్ సంచలనంగా మారాయి. దీంతో, సాయిరెడ్డి కొత్త సంకేతాలు పై విశ్లేషణలు మొదల య్యాయి. సాయిరెడ్డి ఈ సంకేతాల ద్వారా ఆయన అడుగులు ఎటు అనేది స్పష్టం అవుతోంది.సాయిరెడ్డి వైసీపీని వీడారు. జగన్ కోటరీ కారణంగా చెప్పారు. ఆ తరువాత వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొ చ్చారు. లిక్కర్ కేసులో సిట్ విచారణకు హాజర య్యారు. రాజకీయంగా క్రియా శీలకంగా లేకపో యినా.. ట్వీట్ల ద్వారా తన అభిప్రా య ాలను స్పష్టం చేస్తూనే ఉన్నారు. తాజాగా రాజ్య సభలో అమరావతి బిల్లు పై చర్చ ఆయన చేసిన ట్వీట్లు, స్పందించిన తీరు చూస్తుంటే.. సాయిె ండ్డి మనసు మళ్లీ వైసీపీ వైపే మళ్లుతోందనే చర్చ వినిపిస్తోంది. రాజ్యసభలో అమరావతికి మద్దతుగా బిల్లు పాస్ కావడంపై స్పందించిన విజయసాయి రెడ్డి, అభివృద్ధిని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, అక్కడే తన మార్కు



విమర్శ చేసారు. అమరావతిని అందరి రాజధానిగా అభివృద్ధి చేయాలి తప్ప, అది కేవ లం ఒక వర్గానికి పరిమితమైన 'కమరావతి' గా మారకూడదంటూ ఆయన చేసిన ట్వీట్ రాజకీయ దుమారాన్ని రేపింది. రాజధాని అభివృద్ధిలో సమతుల్యత ఉండాలని సూచి ంచారు. దీని పైన సోషల్ మీడియాలో భిన్నాభి పాయాలు వ్యక్తం అయ్యాయి.సాయిరెడ్డి ట్వీట్లతో కొత్త సంకేతాలు.. చర్చకాగా.. ఆ తరువాత రాజ్యసభలో రాజధాని అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి చేసిన విమర్శలపై వైసీపీ ఎంపీలు స్పంది ంచక పోవడం, మౌనంగా చూస్తూ ఉండిపో వడంపై విజయ్ సాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీ అధ్యక్షుడిని ఓ ఎంపీ నోరుపారేసుకుంటే వైసీపీ ఎంపీలకు చీమకుట్టినట్టైనా లేదా? అం టూ విజయ సాయిపెంచుతోంది.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA : Printed at BATTU PRINTERS, PLOT NO 30 ROAD NO 2, MADHRA NAGAR MANSURABAD LBNAGAR R R DIST, TELANGANA,
Published from BATTU PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876